జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం 14-5-2025 పేజీలు : 6

## ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య పెంచాలని

# మంత్రి పొంగులేటికి వినతి



జమ్మికుంట, మే13( ప్రజాజ్యోతి ): హుజురాబాద్ నియోజకవర్గం లోని నిరుపేదలకు అందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందించుటకు రెండవ విడుతలో ఎక్కువ ఇండ్ల ను మంజూరు చేయాలని మంత్రి పొంగులటి శ్రీనివాస్ రెడ్డి కి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ఇంచార్జ్ వొడితల ప్రణవ్ వినతి పత్రం అందజేశారు. మంగళవారం మంత్రి కార్యాలయంలో ఆయన్ని కలిసిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లకు సంభందించి విషయాలపై చర్చించారు.

మిగతా 4లో...

# నెరవేరిన రుణ లక్ష్యం..



జగిత్యాల, మే 13: జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంకు రుణ లక్ష్యం నెరవేరింది. గ్రామీణ ప్రాంతాల్లో పది మండలాలు మినహా లక్ష్యం మేరకు రుణాలు అందించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు బ్యాంక్ లింకేజీ కింద రుణాలు అందిస్తారు. డీఆర్డీప ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల నిర్వహణ చూస్తుంటారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల రుణ లక్ష్యం 12,630 సంఘాలకు రూ.765.67 కోట్లుగా ఉంది. ఇందుకు గాను 7,596 సంఘాలకు రూ. 765.66 కోట్ల రుణం అందించారు.పది నుంచి పదిహేను మంది మహిళలు కలిసి స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడగా వారంతా ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు బ్యాంకుల ద్వారా గ్రూపు రుణాలు అందిస్తారు. ఇందుకోసం ప్రతి ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలను నిర్దేశిస్తారు. బ్యాంకు ద్వారా రుణాలు పొందే గ్రూపు మహిళలు వారు నిర్వహించేందుకునే వ్యాపారాలు సూచిస్తూ బ్యాంకు లింకేజీ కింద దరఖాస్తు చేసుకుంటారు. బ్యాంకులు ఆయా స్వయం సహాయక సంఘాల సీనియారిటీ అంతకు ముందు తీసుకున్న అప్పుకు సంబంధించి వారి చెల్లింపులను పరిగణనలోకి తీసుకుంటారు. సీనియారిటీ వారీగా రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు రుణాలు అందిస్తారు. బ్యాంకర్లు ఇచ్చిన అప్పుకు 12 నుంచి 14 శాతం వడ్డీతో చెల్లించాల్సి ఉంటుంది.

# సజావుగా జరుగుతున్న ధాన్యం కొనుగోలు

- నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు
- కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి
- ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే ధాన్యం తరలింపు - కలెక్టర్ సత్య ప్రసాద్



**మల్లాపూర్ మే 13,ప్రజాజ్యోతి**

ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.ఈ మేరకు మంగళవారం మండలంలోని సాతారం గ్రామంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రన్ని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వడగళ్ల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అందుబాటులో తార్పలిన్ కవర్లు,ఉండాలని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యంను వెంటనే మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు.రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే తూకం వేసి కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు.ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని,రైతులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీల్లో జిల్లా మెట్పల్లిరెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ డీఎస్ఓడిఎం, తహసీల్దార్ వీర్ సింగ్, డిటి శ్రీనివాస్, ఆర్ఐ రాజేష్,ఎపిఎం దేవరాజ్,కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు స్థలాలను పరిశీలించిన సింగరేణి ఆర్జీవన్ జిఎం

### తగిన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు

**గోదావరిఖని , మే 13 (ప్రజా జ్యోతి):** సింగరేణి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జాబ్ మేళా ఏర్పాటుకు సంబంధించిన స్థలాలను ఆర్జీఎం డి.లలిత్ కుమార్ పరిశీలించారు.మంగళవారం స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంతో పాటు సింగరేణి ఆర్జీవన్ కమ్యూనిటీ హాల్ ను పరిశీలించారు.బస్టాండ్ తో పాటు మెయిన్ రోడ్ కు దగ్గర ఉండటం వల్ల కమ్యూనిటీ హాల్ ను ఎంపిక చేస్తున్నట్లు జిఎం ప్రకటించారు.స్థానిక కమ్యూనిటీ హాల్ లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని,అందుకు తగిన ఏర్పాట్లు చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పెద్దపల్లి తోపాటు మంచిర్యాల జిల్లాలకు సంబంధించిన సుమారు 10వేల మంది నిరుద్యోగ యువతీ,యువకులు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాటు చేయాలని,వేసవి దృష్టిలో పెట్టుకొని సరిపడా షామియానాలు,చల్లదనం కోసం కూలర్స్,తాగు నీరు,హెల్ప్ డెస్క్ కౌంటర్లు,రిజిస్ట్రేషన్ కౌంటర్లు,ఇంటర్వ్యూల కోసం ప్రత్యేక సెల్స్,హాజరు కానున్న కంపెనీల ప్రతినిధులకు ప్రత్యేక వసతి ఏర్పాట్లు చేయాలని సూచించారు.రాష్ట్ర మంత్రులు,ఉన్నతాధికారులకు సరిపడా స్టేజి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.జాబ్ మేళాను విజయవంతం చేయడంలో అధికారులు తమవంతు కర్తవ్యాన్ని



నిర్వర్తించాలని,అన్ని గనుల సంక్షేమాధికారులు పెద్ద ఎత్తున ఉద్యోగుల పిల్లలు పాల్గొనేల చూడాలని విజ్ఞప్తి చేశారు.వివిధ డిపార్ట్ మెంట్ల ఉన్నతాధికారులు వారికి నిర్దేశించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్,డిజియం పర్సనల్ కిరణ్ బాబు,ఎన్విరాన్ మెంట్ డిజియం ఆంజనేయ ప్రసాద్,డిజీ.ఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్,డిజియం వరప్రసాద్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్,అధికారులు డెనిల్ కుమార్,వీరారెడ్డి,నాయకులు రంగు శ్రీనివాస్,పొలసాని శ్రీనివాస్,మహంకాళీ స్వామీ,దీటి బాలరాజు,గట్ల రమేష్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి అత్యుత్తమ మార్కులతో సి.బి.యస్.ఇ ఫలితాల్లో అల్ఫోర్స్ ప్రభంజనం




**కరీంనగర్ బ్యూరో, మే 13, (ప్రజాజ్యోతి):** సంచలన ఫలితాలకు నిర్వచనం అల్ఫోర్స్ విద్యా సంస్థలని, చక్కటి ప్రణాళికలతో అత్యుత్తమ ఫలితాలను సాధించడం అల్ఫోర్స్కే సాధ్యమవుతుందని సాధ్యమవుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఆధినేత డా? వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్ (సి.బి.యస్.ఇ)కి చెందినటువంటి విద్యార్థులు మంగళవారం ప్రకటించిన సి.బి.యస్.ఇ. 10వ తరగతి, 12వ తరగతి ఫలితాల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులను సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థిని, విద్యార్థులకు పూలబొకే అందించి వారిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అల్ఫోర్స్ హైస్కూల్ ఆరంభం నాటి నుండి జాతీయ స్థాయి మార్కులతో అత్యుత్తమ ఫలితాలను సాధించడమే కాకుండా అగ్రగామిగా నిలుస్తుందని తెలుపుతూ ఈ సంవత్సరం సైతం జాతీయ స్థాయిలో ప్రభావితం చేసే విధంగా మార్కులు సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు.ఇప్పటి వరకు ప్రకటింపబడిన వివిధ పరిక్షల ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఉత్తమ స్థానంలో ఉన్నయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఆరంభం నాటి నుండి ఘన విజయాల పరంపరను కొనసాగిస్తు తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి దిక్సూచిగా నిలుస్తున్నదని హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం మరింత ఉత్సాహాన్ని పెంపొందించుకొని ఆదర్శనీయంగా కొనసాగుతామని వారు తెలిపారు.

**10వ తరగతి ఫలితాలు: 500 మార్కులకు:** మమోహ్మద్ షాజ్నెన్ తబాసుమ్ జాతీయ స్థాయిలో 99.4 శాతం తో 497 మార్కులు సాధిండమే కాకుండా జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిల్వడం చాలా చారిత్రాత్మకమని తెలిపారు.ఎం.సుచీత్ రెడ్డి 98.6 శాతం తో 493 మార్కులు, జె.సుప్రభ 98.4 శాతం తో 492 మార్కులు, ఆర్.వేదిక, టి.హార్షిని, 98.2 శాతం తో 491 మార్కులు, డి.హార్షిత్, 489 మార్కులు, బి.ఆక్రుతి, సిహెచ్ అనీష్ కుమార్, రయానుద్దీన్, 488 మార్కులు, ఎ.నక్షత్ర, పి.శ్రీవర్షిత, కె.నక్షత్ర రెడ్డి 486 మార్కులు, ఎస్. శాలిని, అబ్దుల్ రఫే 484 మార్కులు, డి.వివే డి.వివేక్ 483 మార్కులు, టి. హార్షవర్ధన్, ఇ.ప్రనీత్ రెడ్డి 482 మార్కులు, ఆర్య, కె. విస్వజ , రెడ్డి 481 మార్కులు, రమేసా ఫాతీమా, టి.అభిరామ్ రెడ్డి 480 మార్కులు సాధించి ముందంజలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకొని ధీటుగా సమాదానాన్ని ఇవ్వడం చాలా స్ఫూర్తి దాయకమని తెలిపారు.

**12వ తరగతి ఫలితాలు 500 మార్కులకు:** వి.సంజీత రెడ్డి 96.4 శాతం తో 482 మార్కులు, ఎన్. అనిరుద్ సాయి 96.4 శాతం తో 482 మార్కులు, వి.శశాంక్ రెడ్డి 95.6 శాతం తో 478 మార్కులు, జె.వమీకా 94.6 శాతం తో 473 మార్కులు, జె.వమీకా 94.6 శాతం తో 473 మార్కులు, వి.శశాంక్ రెడ్డి 95.6 తో 478 మార్కులు, ఇ.మృనాలిని 94.6 శాతం తో 473 మార్కులు, అబ్దుల్ హాక్ 92.2 శాతం తో 461 మార్కులు, టి.సాయి విఘ్నేశ్ 92.2 %ంష్టుఘ్ష్టుఎ% తో 461 మార్కులు, డి.శ్రీహాన్ కౌశిక్, 92 శాతం తో 460 మార్కులు, ఎన్. మైత్రేయి 91.2 శాతం తో 456 మార్కులుసాదించి అత్యుత్తమ స్థానంలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకొని ధీటుగా నిలిచారని తెలిపారు.స్ఫూర్తిదాయకంగా విద్యార్థులు 10వ తరగతిలో అత్యధిక సంఖ్యలో 90 శాతం మార్కులు సాధించారని మరియు 12వ తరగతి ఫలితాల్లో 13 మంది విద్యార్థులు 90 శాతం మార్కులు సాధించడం చాలా చారిత్రాత్మ విజయమని కొనియాడారు.ఆరంభం నాటి నుండి ఘన విజయాల పరంపర కొనసాగింపుకు అహర్నిషలు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బందికి, సహాకారం అదిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ విజయాలను మరింత ఉత్సాహంతో పెంపొందిచి దిక్సూచిగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నెల 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



**గోదావరిఖని , మే 13 (ప్రజా జ్యోతి):** కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు.మంగళవారం ఆర్జీవన్ జీడీకే 2ఏ గని వద్ద గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కుల నారాయణ,ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, టి ఎస్ యు ఎస్ నాయకులు ఫయాజ్ బేగ్,టి ఎన్ టి యు సి నాయకులు ఎస్.రవీందర్ మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు కట్టు బానిసలను చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కార్మిక చట్టాల జోలికి వస్తే ఐక్య పోరాటాలతో కార్పొరేట్ విధానాలను అడ్డుకుంటామని,పాలకులు తమ విధానాలను మార్చుకోకుంటే పాలకులనే మార్చే శక్తి కార్మిక వర్గానికి ఉందని,గత పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చే ప్రభుత్వ విధానాన్ని గత పోరాటాల వారసత్వం స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడి కార్మిక హక్కులను రక్షించుకోవడం కోసం ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యా సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు.ఐఎఫ్టియు రామగుండం రీజియన్ కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్టియు నుండి ఈ.నరేష్,ఐ.రాజేశం,ఎస్ ప్రసాద్,ఎం.కొమరయ్య,ఎడ్ల రవికుమార్,హెచ్ ఎం ఎస్ నుండి సంపత్,సత్యం,ఆర్ సంజీవ్,గుజ్జుల స్వామి,శంకరయ్య,సంతోష్,టి ఎన్ టి యు సి నాయకులు రాజబాబు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుని జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, మే13( ప్రజాజ్యోతి ):** బిజెపి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు



ఎర్రబెల్లి సంపత్ రావు జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణ బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు.. జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో బీజేపీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి పేదలకు భోజన వితరణ చేశారు.. అనంతరం పట్టణ బిజెపి కార్యకర్తలు కొత్తపల్లి లోని స్పందన అనాధా ఆశ్రమం లో అనాధ పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు...ఈ సందర్భంగా జీడి మల్లేష్ మాట్లాడుతూ సంపత్ రావు చిన్ననాటి నుండి ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్ గా, దేశభక్తి, దైవభక్తి అలవర్చుకున్నాడ ని తెలిపారు.చదువుకునే రోజుల్లో ఏబీవీపీ కార్యకర్తగా పనిచేసి, అనంతరం బిజెపి పార్టీలో చేరి బిజెవైమ్ జమ్మికుంట మండల అధ్యక్షులుగా, బిజెపి మండల అధ్యక్షులుగా 8 సంవత్సరాలు పనిచేసాడని, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, బిజెపి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా మరియు జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించాడని , పార్టీ చెప్పిన పనిని బాధ్యతగా, క్రమశిక్షణతో నిర్వహించే వ్యక్తి సంపత్ రావు అని జీడి మల్లేష్ కొనియాడారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అండగా వుండే నాయకుడు సంపత్ రావు అని, అతను ఎంతో మంది కార్యకర్తలకు స్ఫూర్తి అని కొనియాడారు... రాబోయే రోజుల్లో సంపత్ రావు ఆయురారోగ్యాలతో ఉండి, కార్యకర్తలకు మరింత సేవ చేసే విధంగా భగవంతుడు అండగా ఉండాలని మల్లేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీడి మలేష్, పల్లపు రవి, కొమ్ము అశోక్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, ఇటుకల సర్పపా, తూడి రవిచంద్ర రెడ్డి, మేక సుధాకర్ రెడ్డి, బచ్చు శివ కుమార్, పత్తి జనార్ధన్ రెడ్డి, మోడం రాజు, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుప రాణి, కొండ్లె నాగేష్, ముకుంద సుధాకర్, ఎర్ర వెంకటేష్, పోడేటి అనిల్, యంసాని సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లి ఎల్లమ్మ దేవాలయంలో చోరీ

**జమ్మికుంట, మే12( ప్రజాజ్యోతి ):** ఎల్లమ్మ దేవాలయంలో పుస్తెలు, 5 తులాల వెండి తోపాటు హుండీ లో నగదు చోరీకి గురైనఘటన జమ్మికుంట మండలం మడిపల్లి లో చోటుచేసుకుంది.. గౌడ సంఘం అధ్యక్షుడు ఒల్లల భాస్కర్ తెలిపిన వివరాలు... ఉదయం గౌడ కులస్తులు కల్లు గీయుటకు వెళ్లగా ఎల్లమ్మ గుడి గేటు తాళం పగలగొట్టి ఉందని గుడి లోపలికి వెళ్లి చూస్తే అమ్మవారి మెడలో పుస్తెలు, 5గ్రాముల వెండి హుండీ డబ్బులు దొంగిలించారని తెలిపారు. గతంలో 3సార్లు దొంగతనం జరిగిందన్నారు.. పోలీస్ అధికారులు దొంగలను పట్టుకుని పోయిన నగదు,బంగారం వెండి రికవరీ చేయాలని కోరారు.



## రాజీవ్ యువ వికాసం అభ్యర్థులకు పూర్తయిన ఇంటర్వ్యూ

### ఎంపీడీవో పుల్లయ్య

**ఇల్లందకుంట,మే12 ( ప్రజాజ్యోతి ):** నిరుద్యోగ యువతి యువకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం పథకం కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళ వారం ఇల్లందకుంట లో ఎంపీడీ వో పుల్లయ్య ఇంటర్వ్యూలు నిర్వహించారు.. మండల పరిధిలో 18 గ్రామాల నుండి 24 దరఖాస్తులు రాగ ఇంటర్వ్యూ లో 20 మంది అభ్యర్థులు హాజరయ్యారు.. వీటిని జిల్లా అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు.. రాజీవ్ వికాసం పథకం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు దరఖాస్తులను చాలామంది కార్యాలయంలో అందించలేదని అన్నారు. అందించిన అన్ని దరఖాస్తులను సంబంధిత బ్యాంకులకు పంపించినట్లు తెలిపారు.. బ్యాంక్ అధికారులు సిబిల్ స్కోర్ ఇతర వివరాలను పరిశీలించిన తర్వాత లబ్ధిదారుల ఎంపికను నిర్ణయిస్తామని తెలిపారు.



## బ్రహ్మోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే



**చొప్పదండి, మే 13(ప్రజా జ్యోతి):** చొప్పదండిమండలంలోనిచాకుంటగ్రామంలోజరుగుతున్నవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి స్వామి వారిని దర్శనంచేసుకున్నారు. అనంతరం మేడిపల్లి రూపాదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు జెర్సీల పంపిణీ

**చొప్పదండి,మే13(ప్రజా జ్యోతి):** చొప్పదండి లో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న చొప్పదండి ప్రీమియం లీగ్- 4 క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు మండల బిజెపి ఉపాధ్యక్షుడు జిట్టా కుమార్ జెర్సీలు పంపిణీ చేశారు. 13వ వార్డుకు చెందిన క్రీడాకారులకు ఈ పంపిణీ కార్యక్రమంచేపట్టామని,క్రీడలను ప్రోత్సహించడంబాధ్యతగా భావించాలని అన్నారు. సిపిఎల్ వంటి ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో ఆడుతున్న 13వ వార్డు క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు రాజిరెడ్డి, సందీప్ క్రీడాకారులు మైపాల్, శ్రీరామ్, ఇమ్రాన్, కన్నయ్య, సాయి, శ్యామ్, వంశీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




# హనుమాన్ దీక్షాపరులకు అన్నప్రసాద వితరణ

### నిత్య కూరగాయల దాతగా వ్యవహరిస్తున్న కొత్త జయపాల్ రెడ్డి స్వేత దంపతులు

**కరీంనగర్ బ్యూరో, మే 13, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ లోని విద్యానగర్ బాల భక్తాంజనేయ ఆలయంలో హనుమాన్ దీక్షపరులు ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ డి సంపత్ ఆధ్వర్యంలో దీక్షాపరులకు ప్రతిరోజూ బిక్ష కార్యక్రమం చేపడుతున్నారు. మంగళవారం జగన్ మోహన్ రావు,సంధ్యారాణి, రాధిక నేరజ శ్రీనివాస్ రావు,జలజరాణి, ఆర్విక్ లు అన్నదాతలుగా వ్యవహరించారు. ప్రతిరోజూ కొత్త జయపాల్ రెడ్డి,శ్వేతరెడ్డి, రిత్విక రెడ్డి కూరగాయల దాతగా వ్యవహరిస్తున్నారని.. డి సంపత్ అన్నారు. దాతలు, వారి కుటుంబ సభ్యులపై స్వామివారి ఆశీస్సులు ఎల్లవేలలా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం స్వామికి నైవేధ్యం చేసి.. హనుమాన్ స్వాములకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో



జాతర కొండ శ్రీనివాస్, సంద అశోక్, శ్రీరామోజీ శ్రీధర్, ప్రవీణ్, అన్నం శ్రీనివాస్, పెద్ది గట్టయ్య, బూమ్ రావు, దానే అశోక్, ఏగుర్ల శ్రీనివాస్, గోవిందపతి మహిళా సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఊయల క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్ ప్రారంభం

### -అనాధ శిశువులకు అండగా ఉయాల-డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు






**జమ్మికుంట, మే12( ప్రజాజ్యోతి ):** జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారం జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఊయల క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్ సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ... అనాధ శిశువులను ముళ్లపొదల్లో పాత కాలువల్లో పడేయకుండా పసికందులకు రక్షణ కల్పించేందుకే ఉయ్యాల క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్ ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వం అభయమిస్తుందని పసి పిల్లల ప్రాణాలకు భరోసా కల్పిస్తుందని పురిటి బిడ్డలను ముళ్ళ పొదలు చెత్తకుండీల పాలు చేసేవారు కాస్త మానవత్వంతో ఆలోచించి ఊయల పథకాన్ని వినియోగించుకోవాలని పసిబిడ్డలను పడేయకుండా ఊయలలో వేస్తే ప్రభుత్వమే వారిని బాధ్యతగా పెంచుతుందని పిల్లలను నేరుగా నిర్వాహకులకు అప్పగించాలనుకునే వారు 94908 81098 నంబర్ ను సంప్రదించాలని ఊయల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి, డిడబ్ల్యూడిఓ జిల్లా అధికారి,పంజాల ప్రతాప్ గౌడ్ డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ ఆరోగ్యశాఖ సిబ్బంది ఐ సి డి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా ఆంజనేయ స్వామి అభిషేక పూజలు

### కోహెడ రామాలయంలో వెల్లివేరిసిన ఆధ్యాత్మికథ



**కోహెడ మే 13 (ప్రజా జ్యోతి):** సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని హరిహర క్షేత్రం రామాలయంలో గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ మహా స్వామికి మంగళవారం విశేష పూజలు ఘనంగా నిర్వహించారు.పురోహితులు డాక్టర్ కోహెడ ప్రసాద రావు వైధిక పూజలు నిర్వహించారు.గవ్వ వంశీధర్ రెడ్డి దంపతులు శ్రీ హనుమాన్ మహాస్వామికి పంచామృత అభిషేకం, మన్యు సూక్త అభిషేకం, షోడష ఉపచార పూజలు, అవధారాలు మంత్ర పుష్పం, మంగళ హారతులు విశేష పూజలు నిర్వహించారు.అనంతరం హనుమాన్ మాల దారులకు బిక్ష వితరణ భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు. ఈ సందర్భంగా గవ్వ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ మాల, ఆంజనేయ స్వామి మాలదారణ, హిందూ సంస్కృతిలో బాగమని ప్రేమ , శాంతి, తోటివారికి సేవచేయాలనే సంకల్పం పెరుగుతుందని ఇలాంటి కార్యక్రమాల వల్ల హిందువుల ఐక్యత పెరుగుతుంది అన్నారు, అలాగే ప్రజలందరూ ఆ ఆంజనేయ స్వామి ఆశీర్వాదముతో సుభిక్షంగా ఉండాలి, ప్రజలందరూ పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో ఈ పూజలు నిర్వహించామని భవిష్యత్తులో గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా విద్యా, వైద్యం ఆధ్యాత్మిక రంగాలలో విస్తృతంగా సేవలందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గవ్వ కిషన్ రెడ్డి,వలుస సుభాష్, వేముల వీర స్వామి,కాటం సంపత్ రెడ్డి, సంజీవరెడ్డి,యువసేన సభ్యులు మొలుగూరి హరికృష్ణ,గుగ్గిళ్ల కార్తీక్ మర్రి అనిల్,భీమ్రెడ్డి జీవన్ రెడ్డి,గడిపే సుజిత్,కొనవేణి బాలకిషన్,మాజీ ప్రజా ప్రతినిధులు,హనుమాన్ మాలా దారులు పలు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంట లో శ్రీ రామ హనుమాన్ శోభాయాత్ర

## ఏర్పాట్లు చేస్తున్న హిందూ ఉత్సవ సమితి

**జమ్మికుంట, మే13( ప్రజాజ్యోతి )::**
జమ్మికుంట పట్టణంలో మే 17న సాయంత్రం ఐదు గంటల నుండి శ్రీరామ హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించబడునని హిందూ ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. ఈ శోభాయాత్ర కార్యక్రమం పంచముఖ హనుమాన్ దేవస్థానం నుండి ప్రారంభమై పట్టణంలో ని విశ్వేశ్వర దేవాలయం బొమ్మల గుడి వరకు ఉంటుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృత కార్యక్రమాలతో ఒగ్గుడోల ప్రదర్శన, అంజలి డాన్స్ అకాడమీ వారిచే భరతనాట్యాలు, మహిళలచే కోలాటాలు, మహిళచే బ్యాండు వాయిద్యాలు కొనసాగుతాయని అన్నారు.స్థానిక గాంధీ చౌరస్తాలో స్వామీజీలు ప్రవచనం ఉంటుందన్నారు..శోభయాత్ర అనంతరం హనుమాన్ మాలధారణ స్వాములకు అల్పాహారం శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల లో నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో పురోహితులు సముద్రాల ప్రసాద్ ఆచార్యులు, కపర్తి శర్మ, బిజెపి పట్టణాధ్యక్షుడు కొలకాని రాజు, సంపెల్లి సంపత్ రావు,సామల





ప్రతాపరెడ్డి, మునిగంటి ప్రకాష్ రెడ్డి, ఆకుల రాజయ్య, బచ్చు శివన్న, ప%శీ%తాటి రవీందర్ పొనగంటి రవికుమార్, ఉడుగుల మహేందర్, కొండ్ల నగేష్, మరి అవినాష్, సంద మహేందర్, కైలాస కొట్టి గణేష్, ఎగ్ ని చందు, యమసాని సమ్మయ్య, దాసరి రవీందర్, బుర్ర శివయ్య, ఎక్కటీ శ్రీధర్, ఎక్కడి శ్రీనివాస్, గుడ్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాగేల్లి సాంబయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన మైన్ స్టాఫ్ నాయకులు




**రామగిరి, మే 13 (ప్రజాజ్యోతి) :**
తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీ-3 ఉపాధ్యక్షులు, నాగేల్లి సాంబయ్య తల్లిగారు నాగేల్లి గట్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ నేపథ్యంలో సింగరేణి ఓసీపీ-2 మైన్ స్టాఫ్ కు చెందిన పలువురు నాయకులు సాంబయ్యను మంగళవారం కలుసుకుని పరామర్శించారు. గట్టమ్మ మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ, సాంబయ్య కుటుంబానికి ధైర్యాన్ని, మనోధైర్యాన్ని కల్పిస్తూ తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా బత్తుల.రమేష్, ఎం.డి.సాదిక్, మహేష్లి.వెంకటేశం, దొంతుల.శ్రీనివాస్, వి.శ్రీనివాస్, తహర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య పెంచాలని మంత్రి పొంగులేటి కి వినతి

**జమ్మికుంట, మే13( ప్రజాజ్యోతి ):**
హుజురాబాద్ నియోజకవర్గం లోని నిరుపేదలకు అందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందించుటకు రెండవ విడుతలో ఎక్కువ ఇండ్ల ను మంజూరు చేయాలని మంత్రి పొంగులటి శ్రీనివాస్ రెడ్డి కి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ఇంచార్జ్ వొడితల ప్రణవ్ వినతి పత్రం అందజేశారు. మంగళవారం మంత్రి కార్యాలయంలో ఆయన్ని కలిసిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లకు సంభందించి విషయాలపై చర్చించారు. వొడితల ప్రణవ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అర్హులైన నిరుపేదలకే పారదర్శకంగానే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కొనసాగుతుందని తెలిపారు..పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఒక్క లబ్ధిదరునికి కూడా ఇల్లు ఇవ్వలేదని,డబుల్ బెడ్ రూమ్ పేరుతో ఒక్క ఇళ్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టారని,ప్రజలకు మంచి చేయాలని ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే రాజాకీయ ఉనికి కోసం ఆటంకాలు సృష్టించాలని ప్రజలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని



హెచ్చరించారు.దీనిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా ఇళ్ల ఎంపిక జరుగుతుందని,దళితులకు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ముందు ఉంటామని,ఇళ్ల నిర్మాణ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని,ఎవరైనా డబ్బులు ఇవ్వమని అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వడ దెబ్బ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జమ్మికుంట, మే12( ప్రజాజ్యోతి )::**
జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గంద్రపల్లి గ్రామంలో వ్యవసాయ, ఉపాధి హామీ కూలీలకు వడ దెబ్బ పై వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు... డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ.. వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణ గ్రతలు పెరగటం వల్ల ప్రజలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందన్నారు.వడ దెబ్బ నివారణకై అందరూ రోజుకి 15 గ్లాసుల కన్నా ఎక్కువ నీరు త్రాగాలని, బయటికి వెళ్లినప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం



ఇచ్చి, శుభ్రంగా రెండు పూటలా స్నానం చేయాలని, మాంసం, మందు, మత్తు పదార్థలకు దూరంగా ఉండాలని తెలిపినారు.ఉదయం, సాయంత్రం ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని కూలీలకు సూచించారు. ఎండ వేడిమికి డి హై డ్రె షన్ కాకుండా ఉండడానికి ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలందరికి ఓ ఆర్ ఎస్ పాకెట్స్ ని పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమములో హెల్త్ ఎద్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ సదానందం ఆశా కార్యకర్త, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# రాములోరిని దర్శించుకున్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు



**ఇల్లందకుంట ,మే13( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండల కేంద్రంలోని అపర భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు తన జన్మదినాన్ని పురస్కరించుకొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. అనంతరం అర్చకులు భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో ముందుండాలని ఆశీర్వచనం చేశారు.. ఈ కార్యక్రమంలో సంపత్ రావు తో పాటు జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఇల్లందకుంట మండలం మాజీ బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,తడిగొప్పుల రమేష్,మట్ట పవన్ రెడ్డి,కమ్మగోని అజయ్,పుట్ట శ్రీధర్,మామిడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు
# అన్నదాతల అవగాహన కార్యక్రమం

**కోనరావుపేట:మే.13(ప్రజా జ్యోతి):** పంటలకు సిఫారసు చేసిన మోతాదులోనే యూరియాను ఉ ప యో గిం చా ల ని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు మండలం లోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు






మరియు వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతులతో, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులకు ఈ అంశాల పైన అవగాహన కల్పించారు. పంటలకు సిఫారసు చేసిన మోతాదులోనే యూరియాను ఉపయోగించడం, పచ్చిరొట్ట ఎరువులు, వర్మి కంపోస్ట్, పశువుల ఎరువు వాడటం, భూసార పరీక్ష ఫలితాలను బట్టి పంటకు ఎరువులను అందించటం చీడపురుగుల ఉధృతిని బట్టి రసాయన ఆధారిత పురుగు మందులను అవసరం మేరకు మాత్రమే ఉపయోగించటం మరియు పంటల్లో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం పంట వైఫల్యాల సమయంలో పంట బీమా పొందడానికి మరియు నష్టపరిహారం కోసం పంట కోసం కొనుగోలు చేసిన వివిధ విత్తనాలు, రసాయనిక ఎరువులు మరియు రసాయనిక మందుల కొనుగోలు రసీదులను భద్రపరచడంబీ సాగునీటి యాజమాన్యం, బిందు మరియు తుంపర సేద్య పద్ధతుల వాడకం, నీటి కుంటల నిర్మాణం సుస్థిరమైన వ్యవసాయం కోసం పంట మార్పిడి మరియు పంట వైవిధ్యేకరణ, కూరగాయల సాగుబీ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటడం పి జె టి ఏ యు యూట్యూబ్ ఛానల్ మరియు పి జె టి ఏ యు వారి చేను కబుర్లు రేడియో కార్యక్రమాన్ని ఉపయోగించడం ద్వారా వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని తెలుసుకోవడం.అనంతరం రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో మరియు అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. తదుపరి, రైతులు ఈ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాటిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, డా. జె. రాజేందర్ మరియు డా.హిందూజ. ఎన్.ఏ., ఏ డి ఏ రామారావు, మండల వ్యవసాయ అధికారి పి. సందీప్, మండల ఉద్యాన అధికారి సిహెచ్. లోకేష్, వ్యవసాయ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బండ నరసయ్య, డైరెక్టర్ రమేష్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు. మ్యాకల ప్రభాకర్ మరియు మండల లింబయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు, జె. రమేష్, ఎ.సహజ, బి.హేమాజీ, ఎన్. శ్వేత, ఎల్. స్రవంతి, విద్యార్థులు, బి.అఖిల్ మరియు ఇ. దివ్య, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### పలు అంశాలను ముఖ్యమంత్రితో చర్చించిన ప్రభుత్వ విప్

**కొనరావుపేట:మే.13(ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హైదారాబాద్ లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ అభివృద్ధి పై, జిల్లాకు సంంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు ఆలయ అభివృద్ధికై ఇటీవల శృంగేరి పీఠం వెళ్లి అనుమతులు తీసుకొని రావడం జరిగిందని త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి కానున్నట్లు తెలిపారు అలాగే జరుగుతున్న పరిణామాలు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింధని కాగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరితగతిన అభివృద్ధి పనులు ప్రారంభించాల్సిందిగా సూచించారు.



## పశువుల రవాణా,వధపై అవగాహన సదస్సు

**కరీంనగర్ క్రైం,మే 13 ,ప్రజాజ్యోతి:**కరీంనగర్ పట్టణంలోని పశువుల రవాణా,వధకు సంబంధించిన నియమ నిబంధనలు తీసుకోవలసిన చర్యలపై మంగళవారం ఏసీపీ కార్యాలయంలో పశువుల రవాణాదారులతో మాంసం విక్రయదారులతో టౌన్ ఏసీపి వెంకటస్వామి అవగాహన సదస్సును నిర్వహించారు,ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ పశువులను తరలించేటప్పుడు వాటిని వధించేటప్పుడు పాటించవలసిన చట్టపరమైన నిబంధనలను పాటించాలని నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే పశువుల రవాణా సమయంలో వాహనదారులు తీసుకోవలసిన జాగ్రత్తలు,అనుమతులు,వధశాలల వద్ద పాటించవలసిన పరిశుభ్రత వంటి అంశాలపై సూచనలు చేశారు,ఈ కార్యక్రమంలో కరీంనగర్ వన్ టౌన్ ల,టూ టౌన్ ఇన్స్పెక్టర్ లు బిల్లా కోటేశ్వర్,సృజన్ రెడ్డి,పశువుల రవాణాదారులు,మాంసం విక్రయదారులు పాల్గొన్నారు.



## బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి


### ఎమ్మార్పీఎస్ నేత లక్ష్మణ్

**చొప్పదండి, మే 13(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల లక్ష్మణ్ కోరారు. ఇక్కడ నుండి నిత్యం ప్రయాణికులు వందల మంది కరీంనగర్ హైదరాబాద్ ధర్మారం మంచిర్యాల తదితర ప్రాంతాలకు పయనిస్తుంటార ని తెలిపారు. ఎండకు వర్షాలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఇక్కడ వెంటనే బస్సు షెల్టర్ ఏర్పాటుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## పిడుగుపాటుకు పాడిఆవు మృతి

**కోనరావుపేట:మే.13(ప్రజాజ్యోతి):** పిడుగుపాటుకు పాడి ఆవు మృతిచెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన అక్కనపల్లి రమేష్ అనే రైతు తన పాడి ఆవును రోజు మాదిరిగానే ఇంటి సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో మేత కోసం కట్టేశాడు. సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడడంతో పిడుగు పాడి ఆవు అక్కడికక్కడ మృతి చెందింది. పాడి ఆవుతో ఉపాధి పొందుతున్న రమేష్ దాని మృతితో ఉపాధి కోల్పోయాననీ ఆవేదన వ్యక్తం చేశాడు. సుమారు రూ.80 వేల నష్టం జరిగిందని ,ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు. అలాగే గ్రామంలోని అక్కనపల్లి శంకరయ్య ఇంటి గోడపై పిడుగు పడి గోడ కూలింది.





## సీబీఎస్ఈ పది ఫలితాల్లో సెయింట్ జార్జ్ విద్యార్థుల ప్రభంజనం

**కరీంనగర్ రూరల్,మే 13 ,ప్రజాజ్యోతి:**
మంగళవారం ప్రకటించిన సీబీఎస్ఈ పది ఫలితాల్లో కొత్తపల్లిలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సీబీఎస్ఈ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు సెయింట్ జార్జ్,పారడైజ్ విద్యాసంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమారెడ్డి తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యుత్తమ మార్కులు సాధించిన వారిలో పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థుల్లో అర్హాన్(486/500),నేహశ్రీ(477/500),హన్సిక్(475/500) మార్కులతో మొదటి మూడు స్థానాలు,400 పై మార్కులతో 26 మంధి విధ్యార్థులు,తెలుగులో యమున 100/100 మార్కులు,అర్హాన్ సైన్స్ లో 100/100 మార్కులతో అద్భుతమైన ప్రతిభ కనబరిచారన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం , విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు,



## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరంగా చర్యలు

### -కరీంనగర్ రూరల్ సిఐ ఏ.నిరంజన్ రెడ్డి

**కరీంనగర్ క్రైం,మే 13 ,ప్రజాజ్యోతి:**
ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి అన్నారు, మంగళవారం కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి,కొత్తపల్లి ఎస్ఐ ఎస్ సామామూర్తి లు ఇసుక అక్రమ రవాణా పై చట్టపరమైన చర్యలు అంశంపై ఎలగందల్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి ఉన్న రీచ్, క్వారీల నుండి ఇళు ్ళ,ఇతరత్రా నిర్మాణాలకు ఇసుక ను కొనుగోలు చేయాలని సూచించారు. మానేరు పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా తరలించ బడుతున్న ఇసుకను కొనుగోలు చేయవద్దని సూచించారు,.అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారికి సంబంధించిన వివరాలను గత 10 సంవత్సరాల క్రితం నుండి పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. అనుమతి లేని ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారి నుండి కొనుగోలు చేసి ఇల్లు నిర్మిస్తున్న యజమానులు,బిల్డర్లపై కేసులు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఇసుక అక్రమ రవాణాకు పాల్పడి సంవత్సరాల తరబడి కేసులపై తిరుగుతూ ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటారనే విషయాన్నిగుర్తించాలనిసూచించారు.ఈకార్యక్రమంలోగ్రామస్తుల తోపాటుగాగతంలోకేసులునమోదైనయజమానులు,అనుమానితులు,గ్రామస్థులు,సుమారు 100 మంది పాల్గొన్నారు,



## మట్టి లారీల ను అడ్డుకున్న నారాయణపూర్ గ్రామస్తులు

**సుల్తానాబాద్ మే 13 (ప్రజా జ్యోతి):**
సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలో ఓవర్ లోడుతో తరలిస్తున్న మట్టి లారీలను అడ్డుకున్న గ్రామస్తులు .పర్మిషన్ల పేరుతో ఇష్టానుసారంగా అధిక లోడుతో లారీలలో తరలిస్తున్నమట్టితోగ్రామంలోనిరోడ్లు ధ్వంసం. అవుతున్నాయనిపలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా కూడా స్పందించడం లేదంటూ గ్రామస్తులు లారీలను మంగళవారం అడ్డుకున్నారు.అధిక లోడుతో వెళ్తున్న మట్టి లారీలను నియంత్రించాల్సిన సంబంధింత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తుల ఆరోపణ. పెద్దపల్లి జిల్లాలో మట్టి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందని జోరుగా చర్చ నడుస్తుంది.కోట్లాది రూపాయలతో గ్రామీణ ప్రాంతాలలో నిర్మిస్తున్న బీటీ రోడ్లు ధ్వంసం అవుతున్న పట్టించుకొని దీనిపైన అధికారులు స్పందించి నియంత్రించాలని. గ్రామస్తులు కోరారు ఈ కార్యక్రమంలో మండల రమేష్ ఎర్రవెల్లి వేణుగోపాలరావు గుడుగుల సతీష్ అన్నమనేని మాధవరావు కల్లెపెల్లి శంకర్ భానుచందర్రావు ఎలిగేటి సదానందం సది తోపాటు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.



## భర్తను కోల్పోయిన మహిళకు పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయుత

**కొనరావుపేట: మే.13(ప్రజా జ్యోతి):**
తమతోపాటు విద్యనభ్యాసించి అనుహ్య పరిణామాలతో భర్తను కోల్పోయిన తోటి విద్యార్థినికి పూర్వ విద్యార్థులు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి తమ స్నేహ అస్తం అందించారు మండల కేంద్రంలోని సుద్దాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2004 -05 పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని పల్లిమక్త గ్రామస్థురాలు నిరుపేద కుటుంబమైన నందగిరి అశ్విని భర్త అనారోగ్యంతో మృతి చెందగా ఆమెకు ఒక కూతురు కుమారుడు ఉన్నారు తన కుమారునికి ఆరోగ్యం సరిగా లేనందున ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం కొరకు ఆర్థిక సహాయం అందించారు తమ చిన్ననాటి స్నేహానికి ఆర్త మీదని నిరూపించారు భర్తను కోల్పోయిన అశ్వినీకి పూర్వ విద్యార్థులు తమ వంతు సహాయం చేయడాన్ని కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభినందించారు ఇందులో మాజీ ఉపసర్పంచ్ జిన్నా అనిల్ ఎనగంటి రమేష్ కనక సిద్ధిరాములు అలిపిరి మధు జిన్నా బాబు కచ్చకాయల మహేష్ కాసర్ల రాజు ఉన్నారు.



# పీసీసీ అధ్యక్షుడు కుల రాజకీయాలు చేయడం సిగ్గుచేటు

**జమ్మికుంట, మే13( ప్రజాజ్యోతి ):**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గాంధీభవన్ లో మాట్లాడుతూ ఈటల రాజేందర్ రెడ్డి కులానికి చెందిన వాడివా లేదా ముదిరాజువ అని మాట్లాడడం సిగ్గుమాలిన చర్య అని భావిస్తున్నట్లు జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ గారు మాట్లాడితే, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఒక బీసీ అయి ఉండికూడా ముదిరాజ్ బిడ్డ అయిన ఈటల రాజేందర్ గురించి మాట్లాడడం సిగ్గుమాలిన చర్యగా వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పరుష పదజాలంతో ఈటల రాజేందర్ ని విమర్శించినప్పుడు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జగ్గారెడ్డిని మందలించడం మానేసి ప్రజా నాయకుడు ఈటల రాజేందర్ కులం పై విమర్శ చేయడం సరికాదని అన్నారు.



తెలంగాణ సభ్య సమాజం తలదించుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ విధానాలు ఉన్నాయని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజా పాలనను పక్కనపెట్టి కులాలతో రాజకీయ చేయడం కాంగ్రెస్ పార్టీకి ఆనవాయితీగా మారిందని వారు హెద్దేవ చేశారు. ఈటెల రాజేందర్ ప్రజా సమస్యల పైన మాట్లాడితే కాంగ్రెస్ నాయకులు కులం గురించి మాట్లాడడం తెలంగాణలోని బహుజన జాతిని అవమానపరిచినట్టు అని అన్నారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పక గుణపాఠం చెప్తారని సందర్భంగా వారు పేర్కొన్నారు.

## జూన్ 5 లోపు ఐఐహెచ్‌టిలో ప్రవేశం కొరకు దరఖాస్తు సమర్పించాలి

### చేనేత జౌళి శాఖ ఉప సంచాలకులు కే. విద్యా సాగర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే 13 :-**
జూన్ 5 లోపు ఐ.ఐ.హెచ్.టి. లో ప్రవేశం కొరకు దరఖాస్తు సమర్పించాలని చేనేత జౌళి శాఖ ఉప సంచాలకులు కే. విద్యా సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒడిస్సా రాష్ట్రం నందు మంజూరైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు మొదటి సంవత్సరం 2025-26 తెలంగాణ రాష్ట్రానికి 9 సీట్లు కేటాయించారని, చేనేత టెక్స్టైల్ టెక్నాలజీ డిప్లమా కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐ.ఐ.హెచ్.టి) బరఘ నందు మూడు సంవత్సరాల హ్యాండ్లూమ్ టెక్స్టైల్ టెక్నాలజీ డిప్లోమా కోర్సు కు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు, 17 నుంచి 25 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన యువకులు తమ దరఖాస్తులను సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ కరీంనగర్ కార్యాలయానికి జూన్ 5 లోపల సమర్పించాలని చేనేత జౌళి శాఖ ఉప సంచాలకులు కే. విద్యా సాగర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వ్యక్తి పై నాన్ బెయిలబుల్ కేస్ నమోదు




**జగిత్యాల, మే 13,(ప్రజాజ్యోతి)**
మద్యం మత్తులో కారు నడిపి ఇద్దరి మృతికి కారణమైన వ్యక్తిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ 105 బి ఎన్ ఎస్ (ఓల్డ్ సెక్షన్ -304 పార్ట్ ఐపీసీ) క్రింద కేసు నమోదు చేశారు . ఈ నేరానికి గరిష్టంగా జీవిత ఖైదు శిక్ష విధించడం జరుగుతుంది అని అన్నారు. ఎవరైనా ఒక వ్యక్తి తాగి వాహనం నడపడం వలన ప్రమాదం జరుగుతుంది అని తెలిసి కూడా మద్యం మత్తులో వాహనం నడిపి రోడ్డు ప్రమాదాలు చేస్తే ఈ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుంది అని తెలిపారు. ఫిర్యాది పాదం రాజశేఖర్ తండ్రి: రాజమల్లు, వయస్సు: 31 సంవత్సరాలు, కులము:మున్నూరు కాపు, నివాసం: హనుమాన్ వాడ జగిత్యాల నిందితుడు: నస్పూరి మనిదీప్ తండ్రి: రమేష్, వయస్సు: 28సంవత్సరాలు, హనుమాన్ వాడ జగిత్యాల ప్రస్తుతం నివాసం కృష్ణ నగర్, జగిత్యాల (డ్రైవర్ ఆఫ్ కార్ టాటా టియాగో వాహనం బి.నం.టీస్ 21-జి -3465) 2025 మే12వ తేదీ సోమవారం రోజున సాయంత్రం సుమారు 06:00 గంటల సమయంలో జగిత్యాల పట్టణంలోని హనుమాన్ వాడ కు చెందిన ఫిర్యాది అన్నఅగు పాదం మల్లేష్ తండ్రి: రాజమల్లు, వయస్సు: 36 సంవత్సరాలు, కులము:మున్నూరు కాపు, అను వ్యక్తి తన యొక్క తమ్ముని/ ఫిర్యాది కూతురు అయిన పాదం వితన్వి తండ్రి:రాజశేఖర్, వయస్సు, 23 నెలలు, కులం:మున్నూరు కాపు, అను పాపని తన యొక్క బజాజ్ మోటార్ సైకిల్ బి.నం.టీస్ 21-కే-8137 గల దానిపై కూర్చుండబెట్టుకొని తన ఇంటి నుండి బయలుదేరి కండ్లపల్లి రోడ్డులో గల తన తోట వైపుకు వెళుతుండగా వారి ఇల్లు దాటి 100 మీటర్స్ దూరం వెళ్ళగానే అదే సమయం లో వారికి ఎదురుగా కండ్లపల్లి వైపు నుండి హనుమాన్ వాడ వైపు వస్తున్న టాటా టియాగో వాహనం బి.నం.టీస్ 21-జి -3465 గలదానిని నడుపుతున్న వ్యక్తి (డ్రైవరు) అతిగా మద్యం సేవించి అట్టి కారును అజాగ్రత్తగా, అతివేగంగా మరియు నిర్లక్ష్యంగా నడుపుతూ రోడ్డు కు కుడివైపునకు వచ్చి వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా అట్టి ప్రమాదంలో పాదం మల్లేష్ కు అతని తమ్ముని కూతురు వితన్వి కి తలకు శరీరంపై ఇతర చోట్ల బలమైన రక్త గాయాలు అవ్వడం వల్ల అదే సమయం లో అక్కడే వున్న ముధం రాజేష్ ఫిర్యాది యగు పాదం రాజశేఖర్ తో పాటు మరి కొందరు కలిసి వెంటనే అపస్మారాక స్థితి లో వున్న వారిద్దరినీ హాస్పిటల్ కి తరలించగ అక్కడ డాక్టర్లు పరిశీలించి పాదం మల్లేష్ చనిపోయినాడు అని నిర్ధారించినారు తర్వాత పాదం వితన్విని ఎంసిఎచ్ హాస్పిటల్ జగిత్యాలకు తరలించగా అక్కడ అదే రోజు సాయంత్రం 07:00 గంటల సమయంలో డాక్టర్లు పరీక్షించి చనిపోయినది అని చెప్పినారు. అట్టి కారును నడిపిన వ్యక్తి నస్పూరి మనిదీప్ తండ్రి: రమేష్,వయస్సు:28సంవత్సరాలు, హనుమాన్ వాడ జగిత్యాల ప్రస్తుతం నివాసం కృష్ణ నగర్, జగిత్యాల నివాసి సోమవారం సాయంత్రం సమయంలో జగిత్యాల పట్టణంలో గల ధర్మపురి రోడ్డులో మిషన్ కాంపౌండ్ ఏరియాలో ఉన్న శివ సాయి వైన్స్ లో బీర్లు కొనుగోలు చేసి తన మిత్రులను తీసుకొని పోరండ్ల వైపు వెళ్లి అక్కడ ఒక ప్రదేశం లో కూర్చొని అతిగా మద్యం సేవించి మళ్ళీ తిరిగి కారులో వస్తూ కండ్లపల్లి మీది నుండి హనుమాన్ వాడకు వస్తుండగా మద్యం మత్తులో కారు నడపడం వల్ల ఎదుటి వారికి ప్రమాదం జరుగుతుందని తెలిసి కూడా అజాగ్రత్తగా అట్టి వాహనాన్ని నడిపి ఇద్దరు మృతికి కారణమైనాడు. కావున వెంటనే ఫిర్యాది పాదం రాజశేఖర్ దరఖాస్తు మేరకు నిందితునిపై జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్. వేణుగోపాల్ కేసు నమోదు చేసి నిందితుణ్ణి అరెస్టు చేసి జైలు కు తరలించారు

### వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన

## కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్



**మెట్ పల్లి ప్రతినిధి, మే 13, ప్రజా జ్యోతి:**
మెట్ పల్లి డివిజన్ పరిధి లోని ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో నెలల తరబడి జాప్యం చేస్తుండడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి పంట కోసి నెల రోజులు కావస్తున్నా ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగమేఘాల మీద కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఇప్పటివరకు అధికారులు కన్నెత్తి కూడా చూడలేదని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం జరుగుతుందని ప్రభుత్వం గొప్పలు చెప్పడం తప్ప ఎక్కడా సమర్థవంతంగా జరగడం లేదని విమర్శించారు. సాయంత్రం వేళలలో ఉరుములు, ఈదురుగాలులు కూడిన వర్షాలు కురవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రైతులు రెక్కల కష్టాన్ని ప్రభుత్వం ఇంత దారుణంగా చూడడం సరికాదని మండిపడ్డారు. మరో వైపు నియోజకవర్గంలో తూకం వేసిన ధాన్యం బస్తాలు నిల్వలు ఉన్నాయని, లారీల కోసం రైతులు ఎదురు చూసురున్నారని తెలిపారు. మరో పదిహేను రోజులు గడిస్తే వర్షాలు పడుతాయని, అప్పుడు ధాన్యం పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా డీసిఓ మనోజ్ తో ఫోన్ లో మాట్లాడి నియోజకవర్గంలో వరి ధాన్య కొనుగోల్లు వేగవంతం చేయాలని తడిచిన ధాన్యాన్ని కూడా తక్షణమే కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

**ధర్మపురి,మే 13, ప్రజాజ్యోతి**



రాజారాం గ్రామానికి చెందిన నరకట్ల చంద్రయ్య ఇటీవలే దుబాయ్ నుండి స్వంత గ్రామం అయిన రాజారాం కి వచ్చాడు. తేది 2025 మే13 మంగళ వారం రోజు ఉదయం స్నేహితులని కలవడానికి గాదెపల్లి గ్రామానికి వెళ్ళాడు. తిరిగి ఇంటికి సాయంత్రం 5 గంటలకు వస్తుం డగా ధోనూరు గ్రామ సమీపంలోకి మూల మలుపు దగ్గర రాగానే నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కనే ఉన్న రాళ్లకు గుద్దుకుని బండి మీద నుండి ఎగిరి పక్కనే ఉన్న పొలంలో పడిపోయాడు. అక్కడనున్న బండ రాళ్లకు తల బలంగా తగలడం వలన తలకి తీవ్ర గాయం అయి సంఘటన స్థలం లోనే మృతి చెందాడు. మృతుడికి ఒక కుమార్తె శ్రీజ ఒక కుమారుడు తేజ ఉన్నారు. ఇట్టి ఘటనపై మృతుని భార్య ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయటం జరుగుతుంది అని ఉదయకుమార్ సబ్ఇన్స్పెక్టర్ఆఫ్‌పోలీస్ ధర్మపురిపోలీస్‌లు తెలిపారు.

## రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో గుండె బాబు

**కమలాపూర్ మే 13 ప్రజా జ్యోతి న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు వ్యక్తిగత వ్యవసాయ పనులకు చిన్న, సన్నకారు రైతులు పంట పొలాల వద్ద అనేక రకాల తోటలను ఉపాధి హామీ పథకంలో భాగంగా పెంపు చేసుకోవచ్చని కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు.